అటవీ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

- ఎమ్మెల్యే వంశీకృష్ణ, డీఎఫ్‌వో రోహిత్‌రెడ్డి

అమరులకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, డీఎఫ్‌వో

అచ్చంపేట, సెప్టెంబర్ 11 : పర్యావరణ సమతుల్యతకు జీవవైవిధ్యానికి నిలయమైన అడవులు, వన్యప్రాణులను సంరక్షించడంలో అటవీ ఉద్యోగులు పాత్ర కీలకమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఆటవీశాఖ ఉద్యోగులు, అధికారులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో డీఎఫ్‌వో రోహిత్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అటవీ ఉద్యోగులకు నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అటవీ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని వారి అంకితభావం అందరికి స్ఫూర్తిదాయకమన్నారు. అడవులు, వన్యప్రాణుల సంరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అటవీ అధికారులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తుందన్నారు. అందరం కలిసికట్టుగా ఉండి నల్లమల అటవీప్రాంతాన్ని టూరిజంహబ్‌గా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

అనంతరం డీఎఫ్‌వో రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ నల్లమలలో అడవులు, వన్యప్రాణుల సంరక్షణకు అటవీ ఉద్యోగులు పని తీరుతో పాటు స్థానిక ప్రజల సహకారంతో పులుల సంఖ్య పెరిగిందన్నారు. అటవీ అమరులకు మౌనం పాటించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, అటవీశాఖ అధికారులు, ఉద్యోగులు, అమరుల కుటుంబాలు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రాధాన్యత

తిమ్మాజిపేట : కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

తిమ్మాజిపేట, సెప్టెంబర్ 11 : కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన 31మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పలువురు అందించిన వినతి పత్రాలను పరిశీలించి, వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ మోహన్, నాయకులు మాదవ్, వెంకట్రామారెడ్డి, శ్రీనివాస్, ముబారక్, భాస్కర్‌రెడ్డి, మల్లయ్య గౌడ్ దేవస్థానం ఉన్నారు.

తాడూరులో..

తాడూరు, సెప్టెంబర్ 11 : వివాహాలకు చేయూతనిచ్చేందుకే కల్యాణలక్ష్మి షాది ముబారక్ పథకాలు దోహదం చేస్తాయని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎం పీడీవో కార్యాలయ ఆవరణలో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటిలో వివాహాలు చేసేందుకు తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి కష్టాలను తీర్చి ఆడబిడ్డలకు అండగా నిలిచేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరూ పథకాలను మంజూరు చేశామన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయంపై దృష్టి సారించి ప్రజలకు అండగా నిలవడం జరుగుతుందన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ రాంచంద్రారెడ్డి, మా జీ జెడ్పీటీసీ రోహిణి గోవర్ధన్‌రెడ్డి, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతులు చేయాలి : ఎమ్మెల్యే

ఎల్లికల్ రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

కల్వకుర్తి, సెప్టెంబర్ 11 : కల్వకుర్తి పట్టణ సమీపంలో ఎల్లికల్ గ్రామానికి వెళ్లే రోడ్డును బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డి పరిశీలించారు. వారం రోజులుగా కురిసిన వర్షాలకు కల్వకుర్తి సమీపంలోని రోడ్డు దెబ్బతింది. వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే రోడ్డును పరిశీలించి వెంటనే మరమ్మతులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కల్వకుర్తి పట్టణంలోని ఎర్రకుంటను పరిశీలించారు. ఎర్రకుంటలో గణేశ్‌ల నిమజ్జనం చేసేందుకు అధికారులు నిర్ణయించిన నేపథ్యంలో ఏర్పాట్లను పూర్తి స్థాయిలో చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్, నాయకులు ఆనంద్‌కుమార్, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం

- కలెక్టర్ సంతోష్

బిజినేపల్లి : ఆర్ఎన్ఆర్ కాలనీని పరిశీలిస్తున్న కలెక్టర్

బిజినేపల్లి, సెప్టెంబర్ 11 : పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల నిర్మాణంలో భాగంగా ముంపునకు గురైన ఆర్ఎన్ఆర్ కాలనీవాసులకు అన్ని వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం కారుకొండ తండా సమీపంలో నిర్మిస్తున్న ఆర్ఎన్ఆర్ కాలనీని కలెక్టర్ సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు కాలనీ పక్కనే ఉన్న కొండ చారియలు విరిగిపడడాన్ని గమనించారు. కాలనీలో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు మట్టిదిబ్బలు కొండపై నుంచి పడి ఆస్తిన ష్టం జరిగినట్లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. త్వరలోనే అధికారులతో సమావేశం నిర్వహించి ఆర్ఎన్ఆర్ కాలనీలో రోడ్లు, అండర్‌డ్రైనేజీ పనులు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా కాలనీ పక్కనే ఉన్న గుట్ట ప్రమాదం మట్టిదిబ్బలు పడకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ రాములు, రాములునాయక్ ఉన్నారు.

నాగర్‌కర్నూల్ : పాఠశాలను తనిఖీ చేస్తున్న కలెక్టర్ సంతోష్

నాగనూలు కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 11 : నాగర్‌కర్నూల్ మండలంలోని నాగనూలు గ్రామంలో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం కలెక్టర్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పని తీరును, ఉపాధ్యాయుల బోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి క్లాస్ రూమ్‌లోకి వెళ్లి విద్యార్థినుల పరిజ్ఞానాన్ని పరిశీలించారు. కేజీబీవీలో ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వతో జమ్ము, పిచ్చి మొక్కలు మొలవడంతో పాములు సంచరిస్తున్నాయని విద్యార్థినులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి స్కూల్ పరిసరాలను పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రత్యేకాధికారిని ఆదేశించారు. వంటగదిని పరిశీలించి విద్యార్థులకు వండిపెట్టే పదార్థాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. ఎలాంటి సమస్యలు విద్యార్థులకు రాకుండా చూసుకోవాలని ప్రత్యేకాధికారి శోభారాణిని ఆదేశించారు.

నాగనూలు చెరువు పరిశీలన

గణపతి నిమజ్జనం సందర్భంగా బుధవారం కలెక్టర్ సంతోష్ నాగనూలు చెరువు ప్రాంతాన్ని పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్, డీఎస్పీ శ్రీనివాసులుతో కలిసి నిమజ్జనం చేసే ప్రాంతాన్ని పరిశీలించి గణపతి నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో నమజ్జనం జరిగేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్, పోలీస్ అధికారులకు తెలిపారు. కలెక్టర్ వెంట ఆయా శాఖల అధికారులు, నాయకులు ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

బల్మూరు, సెప్టెంబర్ 11 : క్రీడలతోనే మానసికోల్లాసం లభిస్తుందని ఎస్సై గురుస్వామి, ఎంపీడీవో రాఘువులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బల్మూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. అనంతరం క్రీడకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎంలు నరేందర్ రెడ్డి, గజేంద్ర శ్రీనివాస్, రాంసింగ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఎస్టీయూ మండల కమిటీ ఎన్నిక

తిమ్మాజిపేట, సెప్టెంబర్ 11 : రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) మండల కమిటీని రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యుడు భోజరాజు సమక్షంలో బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శిగా కార్తీక్ కుమార్, జిల్లా కౌన్సిలర్లులో విజయలక్ష్మి, మనోహర్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మురళీ, నాయకులు మధు సూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ

ఉప్పునుంతల/వెల్దండ, సెప్టెంబర్ 11 : మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన చలి చీమల చెన్నయ్య(60) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి జిల్లా కేంద్రం దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొత్త రవీందర్‌రావు బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. అదేవిధంగా వెల్దండ మండల కేంద్రానికి చెందిన బొమ్మిశెట్టి స్వప్న ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడడంతో కాలికి శాస్త్ర చికిత్స జరిగింది. దీంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న స్వప్నను బీజేపీ తాలుకా ఇన్‌చార్జి శేఖర్‌రెడ్డి బుధవారం పరామర్శించి ఆరోగ్య క్షేమాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు గెలువయ్య, యాదయ్య, రేణయ్య ఉన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

- అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ వారోత్సవాలు

కల్వకుర్తి రూరల్ : ప్రాజెక్టు సమావేశంలో మాట్లాడుతున్న డీడబ్ల్యూవో

కల్వకుర్తి రూరల్, సెప్టెంబర్ 11 : ప్రతి నిత్యం పోషక విలువలు కలిగిన పౌష్టికాహారాన్ని తీసుకోవడంతో ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉంటామని నాగర్‌కర్నూల్ జిల్లా ఐసీడీఎస్ డీడబ్ల్యూవో రాజేశ్వరీ అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ప్రాజెక్టు పోషణ్ అభియాన్ మాసోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పోషక విలువలు లేని ఆహారం తినడంతో రోగాల బారిన పడుతున్నారని రక్తహీనత లాంటి ఎన్నోరకాల వ్యాధుల భారిన పడి ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు ప్రదర్శించిన పలు రకాల పోషక విలువలు కలిగిన ఆహారం, కూరగాయలు, పండ్లు, ఆకు కూరలు, పప్పు దినుసుల ద్వారా లభించే పోషకాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. నిత్యం విద్యార్థులు పాలు, గుడ్లు పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని పోషక విలువలు లేని ఆహారం తినడం ద్వారా ఎలాంటి ప్రయోజనం ఉండదని అవగాహన కల్పించారు. అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్న సేవలపై వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట్రాములు, ఆయా మండలాల సూపర్‌వైజర్లు టీచర్లు ఉన్నారు.

కోడేరులో..

కోడేరు, సెప్టెంబర్ 11 : సరైన పౌష్టికాహారం తీసుకోవడంతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని కొల్లాపూర్ ఐసీడీఎస్ సీడీపీవో వెంకటరమణ అన్నారు. మండల కేంద్రంలోని 3వ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పౌష్టికవారోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకుముందు వివిధ పౌష్టికాహారాలను తయారు చేసి ప్రదర్శించారు. కార్యక్రమంలో ఆర్ఐ సురేందర్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

లింగాల మండలంలో..

లింగాల, సెప్టెంబర్ 11 : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని లింగాల సీడీపీవో దమయంతి అన్నారు. బుధవారం మండలంలోని రాంపూర్ గ్రామంలో పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ గర్భిణులకు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సుధీర్ గౌడ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గిరిజా, టీచర్లు పుష్పలత, కోనేరు సంస్థ మండల కోఆర్డినేటర్ శ్రీనివాసులు, మహిళలు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, సెప్టెంబర్ 11 : మండలంలోని పెద్దకారుపా ము గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషక వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో వెంకటరమణ మాట్లాడుతూ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ప్రతిరోజు పోషకాలు ఉన్న ఆహారాన్ని అందిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ జయలలిత, అంగన్‌వాడీ టీచర్లు నిర్మల, మంజుల, అలివేల, చంద్రకల, శిరీష, భాగ్య, మాధవి ఉన్నారు.

కోడేరు : సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీవో

లింగాల : పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న సీడీపీవో దమయంతి

గగ్గలపల్లి సబ్‌సెంటర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న డీఎంహెచ్‌వో

ప్రతి చిన్నారికి వ్యాక్సినేషన్ అందించాలి

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 11: ప్రతి చిన్నారికి వ్యాక్సినేషన్ తప్పనిసరిగా అందించాలని జిల్లా వైద్యాధికారి స్వరాజ్యలక్ష్మి సూచించారు. బుధవారం నాగర్‌కర్నూల్ మండలం గగ్గలపల్లిలోని హెల్త్ సబ్‌సెంటర్‌లో నిర్వహిస్తున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆమె తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. ఆశ వర్కర్లు తమ పరిధిలోని వ్యాక్సిన్ పెండింగ్ జాబితాలో ఉన్న ప్రతి ఒక్క చిన్నారిని వ్యాక్సిన్ సెంటర్‌కు తీసు కొచ్చి టీకా వేయించాలని సూచించారు. వ్యాక్సిన్ వేయించిన చిన్నారుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఆమె వెంట జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రవికుమార్‌నాయక్, జిల్లా వ్యాక్సిన్ స్టోర్స్ మేనేజర్ కుమార్, పర్యవేక్షణాధికారి ఫసియోద్దీన్, ఏఎన్ఎంలు వనజ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

తప్పుడు పోస్టు పెడుతున్న వ్యక్తి అరెస్ట్

నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 11: అసత్యకర వైఖరి ఆరోపలు చేస్తూ, మహిళలను కించపరిచే విధంగా వాట్సాప్ గ్రూపుల్లో, ఫేస్‌బుక్‌లో పోస్టులు పెడుతున్న నాగర్‌కర్నూల్ పట్టణానికి చెందిన శరత్‌బాబును అరెస్ట్ చేసినట్లు సీఐ కనకయ్య తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ ఇటీవల రెడ్డి కులానికి చెందిన మహిళలను కించపరిచే విధంగా పోస్టులు పెడుతుండడంతో యశోధారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసు కొని హైదరాబాద్‌లో అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించనున్నట్లు తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

బిజినేపల్లి, సెప్టెంబర్ 11: మండలంలోని కారు కొండ తండాలో ఓ వ్యక్తి ఉరేసు కొని ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం చోటుచేసుకున్నది. స్థానికుల కథనం మేరకు కారుకొండ తండాకు చెందిన శంకర్(35) రెండురోజుల కిందట ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడాడు. మృతుడి భార్య మంగ ఇటీవల తమ పిల్లలను తీసుకొని తల్లిగారి గ్రామానికి వెళ్లిపోయింది. దీంతో మనస్థాపానికి గురైన శంకర్ ఉరేసు కొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై నాగశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ..

బిజినేపల్లి, సెప్టెంబర్ 11: చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని రాంరెడ్డిపల్లిలో చోటుచేసుకున్నది. ఎస్సై నాగశేఖర్‌రెడ్డి కథనం మేరకు రాంరెడ్డిపల్లికి చెందిన శీనయ్య(40) ఈనెల 9న ఇంట్లో ఎవరూలేని సమయంలో పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడాడు. గమనించిన స్థానికులు జడ్చర్ల దవాఖానకు తరలించగా, పరిస్థితి విషమించడంతో మహబూబ్‌నగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఈ ఘనటపై మృతుడి అన్న శివుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కుక్కల దాడిలో గొర్రె పిల్లలు మృతి

అచ్చంపేటరూరల్, సెప్టెంబర్ 11 : మండలంలోని సింగారంలో బుధవారం బూరం రాములుకు చెందిన ఆరు గొర్రెలపై కుక్కలు దాడి చేసి చంపివేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు మాదిరిగానే మేకల దొడ్డిలో గొర్రె పిల్లలను ఉంచగా కుక్కలు దాడిచేసి చంపినట్లు బాధితుడు తెలిపాడు. మృతి చెందిన గొర్రెలు విలువ సుమారు రూ.50వేలు ఉంటుందని పేర్కొన్నారు. గ్రామంలో కుక్కలు, కోతుల బెడద ఎక్కువగా ఉందని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. నష్టపోయిన గొర్రెల కాపారులకు ఆదుకోవాలని కోరారు.

ఆలయ నిర్మాణానికి విరాళాలు

వెల్దండ, సెప్టెంబర్ 11 : మండలంలోని కొత్రలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీకంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి బుధవారం పలువురు విరాళాలు అందజేశారు. హైదరాబాద్‌లోని కొండాపూర్ గ్రామానికి చెందిన కొల్లూరి షాపింగ్ మాల్ యజమాని రూ.15వేలు, కొత్రకు చెందిన కాయితి కొండల్‌రావు రూ.2వేలు, మరో వ్యక్తి రూ.3వేలు చొప్పున నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు అల్లా జీగౌడ్, మల్లేశ్ గౌడ్, శ్రీనుగౌడ్, నిరంజన్‌గౌడ్, కృష్ణగౌడ్, రమేశ్‌గౌడ్, శేఖర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అచ్చంపేటటౌన్ : వినాయక నిమజ్జనం సందర్భంగా కోలాటం ఆడుతున్న మహిళలు

అచ్చంపేట పట్టణంలో..

నాగర్‌కర్నూల్ : వినాయకుడిని నిమజ్జనానికి తరలిస్తున్న యువకులు

వినాయక..సెలవిక

- భక్తిశ్రద్ధలతో గణనాథుల నిమజ్జనం
- ప్రత్యేక పూజలు, అన్నదానం, వేలం
- ఆకట్టుకున్న నృత్యాలు, మహిళల బొడ్డెమ్మలు
- పోలీసుల ఆధ్వర్యంలో బందోబస్తు

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఐదు రోజుల పాటు భక్తులతో విశేష పూజలందుకున్న గణపయ్యలను శుక్రవారం జిల్లావ్యాప్తంగా ఆయా గ్రామాల్లోని చెరువుల్లో బుధవారం నిమజ్జనం చేశారు. ఆయా గ్రామాల్లో వినాయక మండపాల్లో ప్రతిష్ఠించిన విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి పలుచోట్ల అన్నదాన కార్యక్రమం చేపట్టారు. మండపాల నిర్వాహకులు లడ్డూ వేలం నిర్వహించారు. ప్రత్యేక వాహనాల్లో గణపయ్యలను ఉంచి శోభాయాత్రలో యువత డ్యాన్స్‌లు, మహిళలు బొడ్డెమ్మలతో అందరినీ ఆకట్టుకున్నాయి. నిర్వాహకులు వివిధ దేవతామూర్తుల కటౌట్‌లతో ఏర్పాటు చేసిన డెకరేషన్లు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గణేశ్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. బందోబస్తును పోలీస్ అధికారులు పర్యవేక్షించారు. కల్వకుర్తి పట్టణంలోని ఆయా కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయకులను బుధవారం నిమజ్జనం చేశారు. పట్టణంలోని పద్మశాలీ భవన్‌లో, వైఆర్ఎం కళాశాల, సత్యసాయినగర్ కాటన్‌మిల్ మండపాల్లో ఏర్పాటు చేసిన వినాయకులకు భక్తులు, ఉత్సవమండలి నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో నిమజ్జనోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా అచ్చంపేట పట్టణంలో బుధవారం వినాయకుడి నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ మండపాలలో అలంకరించిన వినాయక విగ్రహాలను ప్రత్యేక వాహనాల్లో ఉంచి శోభాయాత్ర చేపట్టి వినాయకులను నిమజ్జనం చేశారు. వినాయక నిమజ్జనం సందర్భంగా పట్టణంలో ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించినట్లు అచ్చంపేట డీఎస్పీ పల్లె శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

– నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, సెప్టెంబర్ 11

కల్వకుర్తిరూరల్ : వినాయకుడి నిమజ్జనోత్సవంలో వైఆర్ఎం కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు

ఉపాధ్యాయుల హక్కుల సాధనకు కృషి

- పీఆర్టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి

చార కొండ, సెప్టెంబర్ 11 : ఉపాధ్యాయుల హక్కుల సాధనకు పీఆర్టీయూ టీఎస్ నిరంతరం కృషి చేస్తుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పీఆర్టీయూ టీఎస్ మండల నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి నూతన పింఛన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల హక్కు సాధనే లక్ష్యంగా పీఆర్టీయూ పోరాటం చేస్తుందన్నారు. అనంతరం పీఆర్టీయూ టీఎస్ మండలాధ్యక్షుడిగా జంగునాయక్, ప్రధాన కార్యదర్శిగా సుధాకర్, అసోసియేట్ అధ్యక్షుడిగా ప్రశాంత్, మహిళా ఉపాధ్యక్షురాలుగా గీతా, కార్యదర్శిగా శివరామకృష్ణతో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎం భగవాన్‌రెడ్డి, సంఘం నేతలు కమలాకర్, యాదగిరి, ప్రసాద్, రాజేందర్‌రెడ్డి, రియాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

లింగాల, సెప్టెంబర్ 11 : శ్రీసత్యసాయి సేవా సంస్థ తెలంగాణ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సత్యసాయి బాబా జయంతి వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులకు మండల స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో 55మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం బషీర్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రావీణ్యాన్ని వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఇలాంటి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఎంఈవో తనిఖీ

కోడేరు, సెప్టెంబర్ 11 : కోడేరు మండలం ఎత్తం కాంప్లెక్స్ పరిధిలోని కొండ్రావుపల్లి, ఎత్తం, ఎత్తంన్యూ పాఠశాల, మైలారం, నర్సాయపల్లి, బాడుగదిన్నె, ప్రభుత్వ పాఠశాలలను కోడేరు మండల విద్యాధికారి భాస్కర్‌రెడ్డి బుధవారం తనిఖీ